అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-గిద్దలూరు : అటవీ శాఖ అమరవీరుల త్యాగాలను మరువలేనివని గిద్దలూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ వైవీ నరసింహారావు అన్నారు. రాష్ట్ర అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంపదను రక్షించేందుకు వారి ప్రాణాలను సైతం కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల ప్రాణత్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. అడవులను సంరక్షించడంలో అటవీశాఖ ఉద్యోగులు సంసిద్ధంగా ఉండాలన్నారు. రేంజీ ఆఫీసర్లు కుమార్ రాజా, జీవన్ కుమార్, సౌజన్య, మధుప్రియాంక, డిప్యూటీ రేంజర్లు వంశీకృష్ణ,రాజశేఖర్ గౌడ్, ఎఫ్ బీఓలు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మాజీ మంత్రిని సన్మానించిన హరికృష్ణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాజీమంత్రి పితాని సత్యనారాయణను తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ సన్మానించారు. శుక్రవారం ఒంగోలులో టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశ నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల పాల్గొన్నారు ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ బీసీలకు చేసింది ఏమీ లేదని కేవలం ఆ వర్గాల ప్రజలను మోసగించారని అన్ని చేస్తున్నట్లు గారడి చేస్తున్నారని ఈ సమావేశంలో బీసీ వర్గాల ప్రజలకు టిడిపి వారికి చేసిన చేయబోతున్న విధానాల గురించి 2024లో పార్టీని అధికారంలోకి వస్తుందని దిశా నిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు.

గంగవరం - తాళ్లూరు రోడ్డు దుస్థితిపై ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-తాళ్లూరు : తూర్పు గంగవరం- తాళ్లూరు రహదారి దుస్థితిపై నియోజకవర్గ కేంద్రమైన దర్శి నందు శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కు తాళ్లూరు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు వివరించారు. మండల కేంద్రమైన తాళ్లూరు నుండి వ్యాపార కేంద్రమైన తూర్పు గంగవరం వరకు గల 6 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా ధ్వంశమై గుంతల మయంగా తయారైందని, వర్షాకాల సమయంలో వాహనాలు నడవడం కష్టతరంగా తయారైందని, ఇలాంటి రహదారి గుండా ప్రయాణించే సమయంలో పలు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వెంటనే రహదారి నిర్మాణానికి చేయూత నందించాలని శాసనసభ్యులకు వివరించారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కుమ్మిత జయరామిరెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో శాసన సభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్‌కు రహదారి త్వరితగతిన పునర్నిర్మాణం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజలి ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు విష్ణు, దర్శి వైసిపి అధ్యక్షులు వెన్నపూస వెంకట రెడ్డి, కౌన్సిలర్ విసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా బంద్

విశాలాంధ్ర-కొమరోలు : శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొమరోలు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో మెయింటేనెన్స్ వర్క్ వలన మండలం మొత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం ఎర్రబాలెం గ్రామ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎర్రబాలెం గ్రామ సమీపంలో రోడ్డులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిన సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బెస్తవారిపేట చిన్న ఓబినేనిపల్లె గ్రామానికి చెందిన, రంజిత్ కుమార్ రెడ్డి (39) గా పోలీసులు గుర్తించారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని కంభం ఎస్సై పులి రాజేష్ వెల్లడించారు. మృతదేహాన్ని కంభం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు వున్నారు. మృతిని అత్త ఇంటికి కాలువ పల్లెకు ద్విచక్ర వాహనంపై వెళ్ళే క్రమంలో అదుపు తప్పి ఈ దుర్ఘటన జరిగిందని గ్రామస్థులు తెలిపారు.

రైతులని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని బిజెపి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిని జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసుల రెడ్డి, జిల్లా కార్యదర్శి త్రిమూర్తులు బిజెపి ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ నరసింహులు, మండల అధ్యక్షులు గుమ్మ నాగరాజు, టి శ్రీనివాసులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి శాలవాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని అత్యల్ప వర్షపాతం వల్ల పంటలు ఎండి పోవడం జరుగుతుందని దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రైతులని ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరిగింది. మరియు తదితర బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,పాల్గొన్నారు.

రాయితీ శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పీసిపల్లి రైతు భరోసా కేంద్ర పరిధిలోని గ్రామాలలో రబి సీజన్లో పప్పు శనగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ద్వారా 40 శాతం రాయితీపై అందించే విత్తనాలను మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి ఆధ్వర్యంలో కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ వెంకటరమణ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ జేజి 11శనగ విత్తనాల రకం క్వింటపూర్తి ధర రూ 8100 రూపాయలు ఉండగా 40% ప్రభుత్వ రాయితీ పోను క్వింటా రూ 4860 రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకున్న వారికి అన్ని రైతు భరోసా కేంద్రాలలో ధ్రువీకరణ పత్రాలు గ్రామ వ్యవసాయ సహాయ కులు అందజేస్తున్నట్లు ఈ పంట నమోదు చేయిం చుకున్న రైతులందరూ నమోదు పత్రాలను తీసుకోవాలని తెలిపారు. సెనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు ఆయా రైతుబరస్ కేంద్రాల వద్ద వెంటనే రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఒక ఎకరాకు 4 40 కిలోల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాలకు రాయితీ శనగలు అందించడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడిఏ వెంకటరమణ తో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకటస్వామి పుల్లయ్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కనిగిరి అభివృద్ధి చేయని జగన్ మాకొద్దు

గ్రామాల్లో వైసీపీ నాయకులను నిలదీయాలని ఉగ్ర పిలుపు

విశాలాంధ్ర- కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపకుండా ఉన్నందుకు ఉయ్ హేట్స్ జగన్ అంటున్నామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్లో ఉయ్ హేట్ జగన్ కార్యక్రమంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అవగాహన మాట్లా డుతూ వెలిగొండ ప్రాజెక్ట్, నిమ్జ్, ఇంటింటికి కుళాయి, ట్రిపుల్ ఐటీ, నడికుడి శ్రీకాళహస్తి రైలుమార్గం, హైవే పూర్తి చేయకపోవడం లాంటి సమస్యలు వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మాట తప్పి మడమ తిప్పినందుకు ఉయ్ హేట్స్ జగన్ అన్నారు. వైసీపీ నాయకులు టిడిపి నాయకులు గ్రామాలకు ఈ సమస్యలుపై ప్రశ్నిం చాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై మోపిన అదనపు భారం రూ.8 లక్షలన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారు .మద్యం కమిషన్ ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది. డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమవుతున్నది. ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు ఆరోగ్య సురక్ష అని జగన్నాటకాలాడుతున్నారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశాడు. 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేస్తున్నాడు. అమ్మ ఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నాడు. డ్రైవర్కు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, ట్యాక్సు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10% రిజర్వేషన్ కోతకోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశాడు. 5% కాపు రిజర్వేషన్లు రద్దు చేసి విదేశీ విద్యను నీరుగార్చారు. జీవో నెం. 3ని రక్షించకుండా ఎస్టీలకు ద్రోహం చేశాడు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పడం వైసిపి నైజం అన్నారు. పీఆర్సీ 43% నుండి 23% కోత - సీపీయస్పై మడమ తిప్పాడు - చంద్రన్న బీమా రద్దు చేసి కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికుల పొట్ట కొట్టాడు. ఉద్యోగ కార్మికులకు రూ.31 వేల కోట్లు బకాయిలు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారి మళ్ళించాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీ చేసి జగన్రెడ్డి కుటుంబం రూ.3.5 లక్షల కోట్లు కొల్లగొట్టింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, అచల రవి, వివి మనోహర్రావు, కరీమున్నీసా అరుణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా బైకుల నడిపితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో యువకులు మైనర్లు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపై లైసెన్సులు లేకుండా బైకులు నడపటం సైలెన్సర్లు తీసివేసి పెద్ద పెద్దగా సౌండ్ చేయటం వంటివి విపరీతంగా జరుగుతున్నా యని ప్రజల నుండి విమర్శలు వెల్లువెతుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సై శ్రీహరి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నారని ఎస్సై పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఆయా సెంటర్లో ప్రత్యేక డ్రైవ్ చేస్తూ యువకులను మైనర్లను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పునరావతం అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్న హెచ్చరించారు అదే విధంగా మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చే వారికి మహిళల తల్లి దండ్రులకు కూడా ఎస్సై సూచనలను హెచ్చరికలను హెచ్చరిస్తున్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగజేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

గర్భిణీలకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గర్భవతులు ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని వైద్య అధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి మాతృత్వ వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ గర్భవతి నిర్ధారణ అయిన దగ్గర నుండి కాన్పు అయ్యేంతవరకు కనీస11గ్రాములు తగ్గకుండా ఉండాలన్నారు. గర్భవతి ఆరోగ్యవంత మైన ఉన్నప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఏర్పడతారని తెలిపారు. అంగనవాడిల అందుతున్న చిక్కీలు కోడిగుడ్లు తీసుకోవాలన్నారు. అవసరమైన పుడు రక్తపరీక్ష చేయించుకొని పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్, సిహెచ్ఓ ఈ వెంకట రావు, హెచ్ ఈ కేపీ రాజు, సూపర్వైజర్ నాగేశ్వరరావు, కే అంజమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా విజయ, అనంతలక్ష్మి

- 39 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులుగా ఎం విజయ, కె అనంతలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ రావమ్మ, జిల్లా అధ్యక్షు రాలుగా ఎం విజయ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా కె శాంతి లతా, జిల్లా ట్రెజరర్ గా కి మల్లీశ్వరి, తో పాటుగా మరో ముగ్గురు ఉపాధ్యక్షులు ముగ్గురు సహాయ కార్యదర్శిలతో మొత్తం 39 మంది సభ్యులతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతినిధులు పలు తీర్మానా లను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలు ఇవే చట్టసభలలో మహిళలకు 33% రిజర్వే షన్లు సంపూర్ణంగా అమలు చేయాలని, 2024 ఎన్నికల ముందే అమలు చేయాలని, రాజ్యాంగం మహిళలకు సంక్రమి ంచిన హక్కులను పరిరక్షించాలి.పెంచిన నిత్యావసర వస్తువుల ధర లను తగ్గించాలి, గ్యాస్ సిలిండరును రూ. 500/-కే ఇవ్వా లని, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను అరి కట్టాలి. మైనర్ బాలికలపై జరుగుతున్న ఆగాయిత్యాలను అరికట్టడం కోసం చేసిన దిశా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళ లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. దశలవారిగా మద్యనిషేదం అమలు చేయాలని, డాక్రా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలకు వడ్డీ రాయితీ ఇవ్వాలి. ఇప్పటికే తీసుకున్న రుణాలకు వడ్డీలను రద్దు చేయాలని, ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి. మహిళలకు కరువు భృతి ఇవ్వాలి, పని కల్పించడం కోసం ఉపాధి హామీ పనులు ఇవ్వాలి. రోజుకు రూ 400/- కూలి మహిళలకు ఇచ్చి 200రోజులు పని కల్పించాలని, జిల్లాలో సాగవుతున్న పండ్ల తోటల ఆదారం పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలను తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతలక్ష్మీ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు శాంతిలత, జిల్లా ట్రెజరర్ మల్లీశ్వరి, జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎస్ రావమ్మ

కౌలు రైతులకు బ్యాంకు రుణాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : కౌలు రైతు కార్డులు ఉన్న వారందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి పివి రమణ హాజరైనారు. ఈ సందర్భంగా ఫారుక్ మాట్లాడుతూ ఈ క్రాఫ్ట్ చేసుకున్న రైతులు రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు రసీదు పొందాలన్నారు. రైతులకు శనగ విత్తనాలు 40 శాతం రాయితీ పై ఇవ్వడం జరుగుతుందన్నారు. సీసీ కార్డులు పొందిన రైతులకు వ్యవసాయ రుణాలు బ్యాంకుల ద్వారా కల్పించడం జరుగుతుం దన్నారు. మినుములు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రైతు విత్తనాలను విత్తన శుద్ధి చేయాలన్నారు. ప్రత్యేక అధికారి పివి రమణ మాట్లాడుతూ ఎరువులు రాయితీపై ఇస్తామని తెలిపారు. డ్రిప్పు స్పింకర్లు రాయితీపై ఇస్తామన్నారు. వీటి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బొద్ది కూరపాడు గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి రైతులకు సెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతు పక్షపాతిగా ఉన్నారని అందుకే రైతులకు అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రైతులు పంటలు పండించుకోవడానికి ఆర్థిక చేయూతగా రైతు భరోసా పథకం, విత్తనాలు సబ్సిడీ రేట్ల కు అందించి రైతులను ఆదుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 33 మంది రైతులకు 222 శనగ విత్తనాల బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కే బాల కోటయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు అజ్మీర్, నాగంబొట్ల వారి పాలెం సొసైటీ అధికారి పులి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ రైతులు సంఘన రామిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు వేణుగోపాల్‌కు సన్మానం

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు కుమ్మిత జయరామిరెడ్డి శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ కేంద్రమైన దర్శి నందు మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల కృతజ్ఞతా భావంతో దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కు శాలువా కప్పి కుమ్మిత జయరామిరెడ్డి ఘనంగా సన్మానించారు. అన్నివేళలా పార్టీకి అండగా ఉంటూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ,ప్రభుత్వ ఆశయాన్ని నెరవేరుస్తానని ఆయన ఈ సందర్భంగా శాసనసభ్యులు డా. మద్దిశెట్టి వేణుగోపాల్ కు వివరిస్తూ ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజలి ప్రసాద్ రెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి, జి యల్లమందా రెడ్డి, విసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్శి నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కొండారెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలోని దర్శి, తాళ్లూరు ముండ్లమూరు కురిచేడు దొనకొండ మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేసారు. ఈ సంవత్సరం వర్షాలు లేక రైతులు ఎకరాకి 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్ట పోవడం మనం చూస్తున్నాం. ఆ రైతు పెట్టుబడే రాక కష్టాలతో జీవితం సాగిస్తున్నాడు. ఈ పరిస్థిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కి నష్టపరిహారం ఇచ్చి వడ్డీ లేని రుణాలు బ్యాంకుల ద్వారా రైతులు అందజేయాలనీ కాంగ్రెస్ పార్టీ కోరుతుంది గతంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుకు మేము అండగా ఉంటాం ఏ కష్టాలు వచ్చినా ఆదుకుంటామన్నారు. ఆవిషయాన్నీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ గుర్తు చేస్తుంది. మీరు ఇచ్చినటువంటి హామీలు నిలబెట్టుకోమని రైతులను ఆదుకోవాలని మరోసారి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందాని అన్నారు.ఈ కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు కర్ణ పుల్లారెడ్డి బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొప్పుల సాయి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దాసరి చెన్నకేశవలు ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు సిరిమల్లె పోలీస్ ఎస్సీ సెల్ ముండ్లమూరు అధ్యక్షులు దాసరి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ నెల 15న విజయవాడలో జరిగే సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో జరుగు ప్రజారక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి రాయళ్ళ మాలకొండయ్య కోరారు. శుక్రవారం మండలంలోని రామలింగాపురం గ్రామములో సిపిఎం పార్టీ మండల సమావేశం కే ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాయళ్ళ మాలకొండయ్య మాట్లాడుతూ లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ రాష్ట్రంలో మూడు చోట్ల నుంచి ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర సమస్యల పై సుడిగాలి పర్యటన చేస్తుందని వారి యొక్క సమస్యల ఇంటూ రాబోయే రోజుల్లో ప్రజా ప్రణాళిక ప్రజల్లోకి తీసుకెళ్లటానికి ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు పరిరక్షణ, అమరావతిలోనే రాజధాని ఉండాలని, గ్రామీణ ఉపాధి 200 రోజులు, రోజు వేతనం 600, పట్టణ ఉపాధి గ్యారెంటీ చట్టము, సమాన పనికి సమాన వేతనము, అసంఘటిత కార్మికులు కనీస వేతనం 26,000, సమగ్ర సంక్షేమ చట్టం, కాంటాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్, ప్రభుత్వ ఉద్యోగులుగా స్కీం వర్కర్స్, భూమిలేని వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు రెండు ఎకరాల భూమి, ఓపియస్ పునరుద్ధరణ, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పిఎఫ్, కరెంటు యూనిట్ రూపాయికి ,పేదలకు 300 యూనిట్లు ఉచితం, స్మార్ట్ మీటర్ల వద్దు, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు, 400 కే గ్యాస్, 60 రూపాయలకే లీటర్ పెట్రోల్, డీజిల్ ,ఇసుక ఉచితం తదితర ప్రజా ప్రణాళికను రూపొందించడం సిపిఎం పార్టీ కర్తవమని వారన్నారు. ఈ నెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బహిరంగ సభ పోస్టులను ఆవిష్కరించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తగరం దేవరాజు, బుర్రెడ్డి తిరుపతిరెడ్డి, మల్లెల దేవమ్మ, కండ బాలకృష్ణ, సిగనం తిరుపతయ్య, పగడాల శక్తి రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఎం ఆల్ఫాన్స్ అన్నారు. మండలంలోని ముండ్లమూరు సెక్షన్ పరిధిలో విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ శాఖ దాడులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ దర్శి ఎస్ఏ కరీం నేతృత్వంలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 40 మంది అధికారులు, 80 మంది సిబ్బంది కలిసి3250 సర్వీసులు తనిఖీ చేశారు. అదనపుల్లోడు వాడుతున్న 29 మందికి 89000 అపరాధ రుసుము విధించారు. అనుమతి ఇచ్చిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరి కింద వాడుతున్న 5గురికి 5000 అపరాధ రుసుము విధించారు. మొత్తంగా 3 లక్షల 31వేల రూపాయలు రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు చౌ ర్యానికి పాల్పడితే మొదటి తప్పిదానికి కాంపౌండ్ పద్ధతిలో అపరాదా రుసు విధిస్తామని, రెండోసారి పాల్పడితే అరెస్టు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే పిచ్చయ్య, అన్ని మండలాలు ఏఇ లు, ఎల్ఐలు, లైన్ మాన్ లు, జేఎల్ఎంలు పాల్గొన్నారు.

అవినీతి, అరాచకపాలనకు చరమగీతం పాడాలి

పువ్వాడి, అడుసుమల్లి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో అవినీతి అరాచక పాలనకు చరమగీతం పాడాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అరుసుమల్లి ప్రభాకర్ చౌదరిలు అన్నారు. శుక్రవారం మండలంలోని బలిజబాలెం, కోడిగుంపలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి అరాచకాలను ప్రశ్నించే వారిపై దాడులు చేయడం, కేసులు నమోదు చేయించడం లాంటి వేధింపు చర్యలకు వైసిపి నాయకులు పాల్పడుతున్నారని విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలంటే చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాలని, 2024 ఎన్నికల్లో తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని మేనిఫెస్టోను ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గుంటుపల్లి శ్రీను, షేక్ కాజా రహమతుల్లా, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు) పాల్గొన్నారు.

కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా - డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెదేపా అధికారంలోకి రాగానే కనిగిరి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మన ఊరు.. మన ఉగ్ర.. భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు, బీసీ కాలనీలో జరిగింది. తాగునీరు, సైడ్ కాలువలు, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేదని స్థానికులు ఉగ్ర దృష్టికి తీసుకొని రాగా వైసీపీ నాయకులు ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా గాలికి వదిలేసారని అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేస్తే గెలిపిస్తే ఇంటింటికి కొళాయితో పాటు మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కనిగిరి నియోజకవర్గం ట్రిబుల్ ఐటీ, నడికుడి కాళహస్తి రైల్వే లైన్, నిమ్జ్ ఏర్పాటుతోపాటు మహాశక్తికి మేనిఫెస్టో లోని పథకాలను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకట రెడ్డి,అచ్చుల రవి, తమ్మినేని సురేంద్ర, ఉండేలా శ్రీను,పాలంరెడ్డి రామకృష్ణ రెడ్డి,పుట్లూరి కృష్ణారెడ్డి, భూమిరెడ్డి శ్రీను, క్రాంతిశ్రీను, అచ్చల నాగిరెడ్డి,రవి కుమార్, కొత్తూరు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాల గురించి తెలియజేయాలని ఎంపిడివో మరియదాసు అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు సచివాలయం-1లో సంక్షేమపథకాలు బోర్డును ప్రారంభించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి కందుల వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మరియదాసు మాట్లాడుతూ, వాలంటీర్లందరు తప్పనిసరిగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. వాలంటీర్లు ప్రతి రోజు కనీసం 15 ఇళ్లకు వెళ్లాలన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి బూకలెట్లను అందించాలన్నారు. గ్రామ పంచాయతీలో నాలుగున్నారేళ్లలో ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా 27.48 కోట్ల రూపా యలను అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిందన్నారు. మరో 10 కోట్ల రూపాయలు గ్రామంలో అభివృద్ధికి ఖర్చు చేసిందన్నారు. వాలంటీర్లు నిర్లక్ష్యం చేయకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. వాలంటీర్లతోపాటు గ్రామాల సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు పాల్గొనాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు ప్రతి ఇంటికి వెళ్లి గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శరత్ బాబు, వైసీపీ సీనియర్ నాయకులు కె.జానకీ రఘు, ఎంపిటిసి సచివాలయ కార్యదర్శులు గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలస్తీనాపై యుద్ధం ఆపాలని వామపక్షాల ర్యాలీ

విశాలాంధ్ర-ఒంగోలు : పాలస్తీ నాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, యుద్ధాన్ని ఆపాలని భారత ప్రభుత్వం పాలస్తీ నాకు సంఘీభావం ప్రకటించి మద్దతుగా నిలవాలని కోరుతూ ఒంగోలు నగరం సాగర్ సెంటర్లో వామ పక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనిఫ్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా పై అక్రమంగా దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ యుద్ధం వలన అనేక మంది పిల్లలు చనిపోయినారు ఇల్లు లేక తిండి లేక వైద్యం అండగా ప్రతి 15 నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు. ఈ దుర్మార్గపు దాడి ఆపకపోతేగా జా సర్వనాశనం అవుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ఈ యుద్ధాన్ని ప్రోత్సహిస్తుంది. భారత దేశం ఇజ్రాయిలకు మద్దతుగా నిలుస్తుంది. తర్వాత తటస్థమని చెబుతున్నది. భారత ప్రభుత్వం పాలస్తీ నాకు అండగా సంఘీభావం తెలిపి సహాయం చేయవలసిందిగా వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశం మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధాన్ని సృష్టించడం ఆయుధాలు అమ్ముకోవడం ఆ దేశ సంపదను కొల్లగొట్టడం పనిగా ఉంది దాన్లో భాగంగా ఇజ్రాయిలకు మద్దతుగా ఉంది. ఐక్య రాజ్య సమితి చెప్పిన విధంగా పాలస్తీనా ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని కోరారు. యుద్ధాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి సీపీఎం, సీపీఐ నగర కార్యదర్శులు జి రమేష్ పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి ఎస్ లలిత కుమారి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి రఘురాం సిపిఎం ఒంగోలు నగర నాయకులు దామా శ్రీనివాసులు తంబి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు ఎస్ డిసర్దార్ టౌన్ నాయకులు లక్ష్మయ్య తదితరులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీజిల్లా నాయకులు ఎల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు స్థానికంగానే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రజల సమస్యలు స్థానికంగానే పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం టంగుటూరులోని సి.వి.ఆర్. ఫంక్షన్ హాలులో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే జిల్లా స్థాయి అధికార యంత్రాంగం మొత్తం మండల స్థాయి కార్యక్రమానికి హాజరయినట్లు ఆయన తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి సుమారు 67 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. స్పందనలో వచ్చిన అర్జీలను సహేతుకంగా, సత్వరమే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. అర్జీలను పరిష్కరించడంలో అలసత్వం వహించరాదని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదా రులకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా పిటిషన్లను పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, టంగుటూరు మండల ఎం.పి.పి. కోటేశ్వరమ్మ, ఎం.పి.డి.ఓ. రత్నజ్యోతి, తహశీల్దార్ సంజీవరావు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని సత్వరమే పరిశీలిస్తా

- జిల్లా ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : పోలీస్ సిబ్బంది వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించుటకు శుక్ర వారం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారి యొక్క బదిలీ, వ్యక్తిగత సమస్యలు, హెచ్ఆర్ఏ మరియు ఇతర సమస్యలు గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి వినతులను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం విధినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, సిబ్బంది యొక్క సమస్యలను గురించి నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యుటమే లక్ష్యమని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ఆర్ సీఐ దుర్గప్రసాద్, స్పందన ఎస్సై శ్రీనివాసరావు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మక శక్తిని సామాజిక చైతన్యాన్ని పెంపొందింప చేయడమే చెకుముకి టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశ్యము అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముండ్లపాడు ఆవరణలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి-2023 ప్రశ్నాపత్రాలను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సైన్సును జీవన విధానంగా పాటించాలని విద్యార్థులను కోరారు. సైన్స్ అంటే రసాయనాలు, పరిశోధనలే కాదు. సువిశాల సమాజం కూడా. మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్ తోనే పరిష్కారం ఉంది. భారతావని ఆర్థిక సమస్యలకు ఏకైక పరిష్కారము సైన్స్ అని ప్రముఖ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత, సర్ సివి రామన్ అన్నారు. ఇండియాను పట్టి పీడిస్తున్న సమస్యలకు మానవతావిలువలతో కూడిన శాస్త్ర ప్రగతే దివ్య ఔషధము అని ప్రముఖ శాస్త్రవేత్త ఎమ్.ఎస్. స్వామినాథన్ అన్నారు. సైన్సు తగ్గిపోయిన కొద్దీ చాందస వాదం ప్రభలుతుంది. హేతువాదం కనుమరుగవుతుంది. మానవత్వం మట్టి పాలవుతుంది అన్నారు. అశాస్త్రీయ పునాదుల మీద నిర్మించబడిన సమాజము తిరోగమనములో పయనిస్తూ చివరికి విచ్ఛిన్నం అవుతుంది. మన సమాజానికి ఇటువంటి ప్రమాదము రాకుండా నివారించాలంటే ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఆవశ్యకము అన్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు కె. లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందిం చేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు డీజీ బ్రహ్మానందరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఐ.వి. కృష్ణ మోహన్, ఎస్.మహమ్మద్ పి,బి. జయకర్, ఆర్.పోలయ్య, పాల్గొన్నారు.

మండల స్థాయి సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల స్థాయి సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ -పంట ఖరీఫ్ 2023-24 సంవత్సరంకి సంబంధించిన పంట నమోదు రసీదులు అన్నీ రైతు భరోసా కేంద్రాల్లో ఇస్తున్నారు కావున రైతులు అందరు వాటిని తీసుకోవలెనని సూచించారు. మొక్కజొన్న (విత్తనం కొరకు) వేసే రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్‌లు తీసుకొని సాగుచేయాలని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఉద్యానశాఖ అధికారిణి విష్ణు ప్రియ ఉద్యాన శాఖ ద్వారా తైవాన్ స్ప్రేయర్స్ సబ్సిడీ లో అందిస్తున్నాము సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, బోర్డు మెంబెర్స్,రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగనే కావాలి : జడ్పీటీసీ సారె వెంకట నాయుడు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు సచివా లయంలోని ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ దండు శశికళ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమరోలు జెడ్పీటీసీ సభ్యులు సారె వెంకట నాయుడు పాల్గొన్నారు. జెడ్పీటీసీ సారె వెంకట నాయుడు మాట్లాడుతూ జగన్ ఎందుకు సీఎం కావాలి అనేది ఎందుకు అంటే ఆయన ప్రజల పట్ల ఎంతో విశ్వాసంతో అనేక పథకాలను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలను పొందడమే కాకుండా నాడు నేడు, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఆరోగ్యం, రైతు సమస్య, తదితర అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మన దేశంలోనే ఎవ్వరు చేయలేనంతగా చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని నేను గర్వంగా చెప్తున్నాను ఆయన బాటలోనే గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు నడుస్తూ ప్రజలకు ఎంతో దగ్గరగా ఉంటూ ప్రతి కార్యక్రమా నికి హాజరవుతూ ప్రజల మన్ననలను పొందుతున్న గొప్ప నాయకుడు ఇలాంటి నాయకుడిని మరల ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పట్ల ఉన్నది. దయచేసి ప్రతి ఒక్కరూ చేసిన మేలును గుర్తుంచుకొని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు గారిని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని గెలిపించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయుకుడు నాదెళ్ల. వెంగయ్య చౌదరి, పంచాయతీ సర్పంచ్ దండు. శశి కళ, విద్యాశాఖ అధికారి కావడి. వెంకటే శ్వర్లు, ఎంపీటీసీ నాగ దాసరి తిరుపతి రాజు, మండల కన్వీనర్ బోయిల్లా జనార్దన్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్స్ వీరం రెడ్డి మోహన్ రెడ్డి, మేరుగ రవికుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గృహసారథులు, పాల్గొన్నారు.

కేత గుడిపిఎస్సీ పాలెంలో ఆర్ఓఆర్ ప్లాంటును ప్రారంభించిన సర్పంచ్

మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు డి. పెద్ద మస్తాన్

విశాలాంధ్ర-తర్లుపాడు : ఫ్లోరిన్ భారీ నుండి గ్రామ ప్రజలను కాపాడేందుకే ఆర్ ఓ ఆర్ ప్లాంట్ గొప్పగా ఉపయోగపడుతుందని తర్లుపాడు మండల గ్రామ సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్ తెలిపారు. మండలంలోని కేతగుడుపి గ్రామ పంచాయతీలోని ఎస్సీ పాలెం లో ఎఫెర్ట్ సంస్థ ఫౌండర్ జేవి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్ఓఆర్ ప్లాంటుకు ముఖ్య అతిథిగా కేతగుడిపి గ్రామ సర్పంచ్ డి పెద్ద మస్తాన్ పాల్గొని ఆర్ఓఆర్ ప్లాంటర్ ప్రారంభించారు. ఆరోగ్య రీత్యా కాలనీ వాసులందరూ ఫ్లోరిన్ బారిన పడకుండా, వారి శరీర భాగంలోని అన్ని అవయవాలు సక్రమంగా, ఆరోగ్యవంతంగా ఉండాలన్న సంకల్పంతో ఎఫర్ట్ సంస్థ వ్యవస్థాపకుడు జేవి రామ్మోహన్రావు వారి సొంత ఆర్థిక నిధులతో ఆర్ఓ ఆర్ ప్లాంటును గ్రామంలో ఏర్పాటు చేయడం చాలా చెప్పుకోదగ్గదని ఆయనకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు మార్కాపురం నియోజక వర్గ శాసనసభ్యులు కుందురు నాగర్జున రెడ్డి యొక్క సహాయ సహకారాలు పుష్కలంగా ఉండటం వల్లనే గ్రామ ప్రజలకు ఎంతగానో ఈ ప్లాంట్ త్రాగునీటి నిమిత్తం ఉపయోగపడుతుందన్నారు. ఫ్లోరిన్ తో కూడిన నీటిని ప్రజలు సేవించడం వల్ల కిడ్నీ, కాళ్లు వంకర పోవడం, నోట్లో దంతాలు గార పట్టడం లాంటి వ్యాధులు సంభవించడం జరుగుతుందన్నారు. ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన సంస్థ అధిపతులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పిన్నిక గోపికృష్ణ, వీఆర్వో రంగయ్య, ఎఫెర్ట్ సంస్థ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరి చలో విజయవాడ

సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపు

విశాలాంధ్ర-పామూరు : అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా రక్షణభేరితో నవంబర్ 15వ తేదీన చలో విజయ వాడ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ అని పిలుపునిచ్చారు. శుక్ర వారం స్థానిక సుందరయ్య భవన్ జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో చలో విజయవాడ గోడ పత్రికను హనీఫ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు జరపకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీకి తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్ పార్టీలు అనుకూలంగా వ్యవహరి స్తున్నా యన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధికై సీపీఎం పార్టీ ప్రజా ప్రణాళిక ద్వారా ప్రజల ముందుకు రాబోతుందన్నారు. నవంబర్ 15వ తేదీన పెద్ద ఎత్తున విజయవాడలో బహిరంగ సభకు రాష్ట్ర యావత్ ప్రజానీకం మద్దతు తెలియజేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి. సీనియర్ నాయకులు షేక్ అల్లాభక్షు, షేక్ మీరావలి, కాశీం సాహెబ్, పి రామయ్య, షేక్ మస్తాన్, కే శంకర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, వైవి నారాయణ పాల్గొన్నారు.

జగన్ మరలా మనకు కావాలి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని సచివాలయం-లో జగనే ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు కావాలని కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి రత్నజ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ముఖ్య అతిథిగా కొండెపి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి వరికుట అశోక్ బాబు విచ్చేసి జగన్ మరలా మనకెందుకు కావాలని సంక్షేమ పథకాలే చెబుతున్నాయని సచివాలయం ద్వారా పథకాలు అందేలాగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు మేలైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. టంగుటూరు సచివాలయం రెండులో జరిగిన మన భవిష్యత్తు అని ముఖ్య మంత్రి అయితే మళ్ళీ సంక్షేమ పథకాలు లేదా విధిగా సాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటా పంచలు కోటేశ్వరమ్మ, మల్లవరపు రాఘవరెడ్డి చింతపల్లి హరిబాబు మాజీ సర్పంచ్ పుట్ట వెంకటరావు కొమ్ము ప్రభుదాసు సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : పాలస్తీ నాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, యుద్ధాన్ని ఆపాలని భారత ప్రభుత్వం పాలస్తీ నాకు సంఘీభావం ప్రకటించి మద్దతుగా నిలవాలని కోరుతూ ఒంగోలు నగరం సాగర్ సెంటర్లో వా మ పక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ డి హనిఫ్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా పై అక్రమంగా దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ యుద్ధం వలన అనేక మంది పిల్లలు చనిపోయినారు ఇల్లు లేక తిండి లేక వైద్యం అండగా ప్రతి 15 నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు. ఈ దుర్మార్గపు దాడి ఆపకపోతే గా జా సర్వనాశనం అవుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ఈ యుద్ధాన్ని ప్రోత్సహిస్తుంది. భారతదేశం ఇజ్రాయిలకు మద్దతుగా నిలుస్తుంది. తర్వాత తటస్థమని చెబుతున్నది. భారత ప్రభుత్వం పాలస్తీ నాకు అండగా సంఘీభావం తెలిపి సహాయం చేయవలసిందిగా వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి . సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశం మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధాన్ని సృష్టించడం ఆయుధాలు అమ్ముకోవడం ఆ దేశ సంపదను కొల్లగొట్టడం పనిగా ఉంది దాన్లో భాగంగా ఇజ్రాయిలకు మద్దతుగా ఉంది. ఐక్య రాజ్య సమితి చెప్పిన విధంగా పాలస్తీనా ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని కోరారు. యుద్ధాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి సిపిఎం సిపిఐ నగర కార్యదర్శులు జి రమేష్ పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి ఎస్ లలిత కుమారి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి రఘురాం సిపిఎం ఒంగోలు నగర నాయకులు దామా శ్రీనివాసులు తంబి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు ఎస్ డిసర్దార్ టౌన్ నాయకులు లక్ష్మయ్య తదితరులుసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీజిల్లా నాయకులు ఎల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి ఎంపీడీఓ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో సుస్థిరాభివృద్ధి సాధించాలని ఎంపీడీఓ సాంబశివరావు అన్నారు. త్రిపురాంతకం మండలంలోని యంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశం ఐసిడియస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిడిఓ సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యం బ్లాక్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. 0నుండి 5 సంవ త్సరాల వయస్సు గల చిన్నారులు యెత్తు బరువు తగ్గుదల ఎలా నివారించాలని వివరించారు.ఈ వయస్సు చిన్నారులు ఆరోగ్యపరంగా అధిగమించి సమస్యలపై వైద్యశాలలో అందించు సేవలను వివరించారు. బడి వయస్సు గల పిల్లలు బయట పిల్లలు ఉండరాదని అన్నారు.బడి బయట పిల్లలను వెంటనే బడిలో చేర్చే విధంగా గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. చిన్నారి పిల్లకు బాల్య వివాహాలు చేసి వారి అనేక సమస్యలు వస్తాయని అన్నారు. మండలంలో సమస్యలను అధిగమించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్ఐ ముకుంద హరి, డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఐసిడియస్ సూపర్ వైజర్ హైమావతి, విశ్రాంతమ్మ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

70వ అఖిల భారత సహకార వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహణ
7 రోజుల పాటు వివిధ అంశాలపై, విధానాల అమలుపై విస్తృత స్థాయి చర్చలు
కేంద్ర, రాష్ట్ర పథకాల అమలుపై అవగాహనా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఒంగోలు : భారత ప్రథమ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి మొదలు వారం రోజుల పాటు నిర్వహించే 70వ అఖిల భారత సహకార వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గారు ఆవిష్కరించారు. గత రెండున్నర సంవత్సరాలుగా సహకార రంగంలో వస్తున్న నూతన అవకాశాలను, అమలు చేస్తున్న పథకాలను సహకార సంఘాల సభ్యులకు వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పొలిశెట్టి రాజశేఖర్, సబ్ డివిజన్ సహకార అధికారులు, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికి జగనన్న నమ్మకం

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి మండలం చల్లగిరిగల సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిపి దంతులూరి ప్రకాశం ఎంపీడీవో జేబీవీ మల్లికార్జునరావు, సర్పంచ్ జె స్వర్ణ కుమార్, ఎంపిటిసి అల్లు నరసమ్మ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు పచ్చవ వెంకట సుబ్బయ్య, మిట్ట రమేష్‌రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

రైతులకు శనగ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో శుక్రవారం 14వ రైతు భరోసా కేంద్రంలో రైతులకు 40 శాతం రాయితీపై విత్తనాల పంపిణీ కార్యక్రమం, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ చేగిరెడ్డి.తులసమ్మ మరియు జెడ్పిటిసి కొత్తపల్లి.జ్యోతి పాల్గొని, రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారిణి దుంగ.స్వరూప మాట్లాడుతూ, మండలం నందు 14వ రైతు భరోసా కేంద్రంలో 1100 క్వింటాలను 85 మంది రైతులను నమోదు చేసి, క్వింటా ధర 8100 రూపాయలు, రాయితీపై 3240 రూపాయలు రైతు వాటా క్రింద రైతుకు 4,800 రూపాయలు సరఫరా చేస్తాము అని తెలిపారు.అలాగే మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఉద్యాన శాఖ అధికారిణి దుత్తా.శ్వేతా మాట్లాడుతూ, ఖరీఫ్ 2023 నందు పంట నమోదు చేయించుకున్న రైతులకు, పంట ధ్రువీకరణ పత్రాలను రైతులకు అందజేయడం జరిగిందన్నారు కౌలు రైతులకు బ్యాంకు ద్వారా వ్యవసాయ పంట రుణాలను ఇప్పించుట గురించి, చీడ పీడల గురించి మరియు నివారణ గురించి రైతులకు వివరించారు, రైతులు సబ్సిడీపై వేపనూనె,టార్పాలిన్ పట్టలు కావాలని అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సి.హెచ్. పాపారావు, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలు విజయవంతం

విశాలాంధ్ర-మార్కాపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మార్కాపురం పట్టణంలో వివిధ పాఠశాలలలో శుక్రవారం నాడు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి సంబరాల పరీక్షల్లో 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను అరవింద సమగ్ర విద్యాకేంద్రంలో సీతారామశాస్త్రి హాస్పిటల్ వైద్యులు మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్, ప్రిన్సిపల్ చింత వాణి రాధాకృష్ణ, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏనుగుల రవికుమార్, కే మల్లికార్జున, నారాయణరెడ్డిలు ఆవిష్కరించడం జరిగింది. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి, జన విజ్ఞాన వేదిక జిల్లా సమతా నాయకురాలు ఆర్.ఎం ఝాన్సీపాల్, ఎన్. ఉమాదేవి, సిహెచ్ పద్మజ లు ఆవిష్కరించారు. నారాయణ టెక్నో స్కూల్ లో ఆ పాఠశాల ప్రిన్సిపల్ చిదా కిషోర్ కుమార్, ఆ పాఠశాల డీన్ ఎం శశిధర్, ఏవో సాయి, సైన్స్ ఉపాధ్యాయులు సునీల్, శేఖర్ రెడ్డి, నరస య్యలు ఆవిష్కరించారు. కమల హైస్కూల్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పి పుల్లయ్య, ఒబినబోయిన రామాంజనేయులు, మండ్ల సాయిబాబాలు, అర్లగడ్డ ఆవిష్కరించారు. సాయి బాలాజీ పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్, వైస్ ప్రిన్సిపల్ ఎనిబెర రాజశేఖర్, గోళ్ల సురేంద్ర, భీమిశెట్టి సుబ్బారావు, టీ నాగేశ్వరరావులు ఆవిష్కరించారు. వాసవి హైస్కూల్లో ఆ పాఠశాల ప్రిన్సిపల్ కందెపు రంగయ్య, సైన్స్ ఉపాధ్యాయులు అపర్ణలు ఆవిష్కరిం చారు. సాయి చైతన్య హైస్కూల్లో ఎం చంద్రశేఖర్, ప్రిన్సిపల్ ఎం శ్రీనివాసులు, సాయికృష్ణ లు ఆవిష్కరించారు.

ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం అమానుషం

యుద్ధం ఆపాలి...శాంతిని కాపాడాలి

విశాలాంధ్ర-టంగుటూరు : గత నెల రోజులుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం అమానుషంగా సాగుతున్నదని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. యుద్ధం ఆపాలి, శాంతిని కాపాడాలంటూ శుక్రవారం టంగుటూరు బొమ్మల సెంటర్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఎం టంగుటూరు మండల కన్వీనర్ వి. మోజెస్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ అమానుషమైన హత్యాకాండ సాగిస్తున్నదని అన్నారు. ఇప్పటికే ఈ యుద్ధంలో 8500 మందికి పైగా మరణించారని, వారిలో 3500 మంది చిన్నారులు ఉన్నారని అన్నారు. గత పది రోజుల క్రితం ఒక హాస్పటల్ మీద ఇజ్రాయిల్ బాంబు దాడి చేయగా 500 మంది క్షత గాత్రులు, 116 మంది వైద్యులు, 200 మంది వైద్య సిబ్బంది మృతి చెందారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ నాయకులు టీ. రాము, టి. సుబ్బారావు, జీ. అంకయ్య, కే. శ్రీనివాస్, టీ. పాపారావు, ఎమ్. యానాది, శ్రీను, జి. సురేష్, సీపీఐ నాయకులు టీ ప్రభాకర్, జీ ప్రసాద్, న్యూడెమోక్రసి పార్టీ నాయకులు టీ. వెంకటరావు,నరసింహారావు, మాధవ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.